**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:21.12.2025** **సమయం: 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. యోగా, ధ్యానం ప్రజల జీవితాల్లో అనూహ్య మార్పులను తీసుకువస్తాయని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అన్నారు.
2. మేడారం మహాజాతర పోస్టర్ ను ఈ ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.
3. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లో ఈ రోజు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
4. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను కాపాడే వారికి నగదు పురస్కారం అందించే 'రహవీర్' పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

..............................................................

**VICE PREZ**

ప్రజల జీవితాల్లో మానసిక శాంతిని పెంపొందించేందుకు ధ్యానం ఉపకరిస్తుందని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అన్నారు. ఈ ఉదయం హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతి వనంలో ఉన్న హార్ట్ ఫుల్‌నెస్ గ్లోబల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకల్లో ఉప రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగా, ధ్యానం ప్రజల జీవితాల్లో అనూహ్యమైన మార్పులను తీసుకువస్తాయని రాధాకృష్ణన్ చెప్పారు. ధ్యానాన్ని ఒక విజ్ఞాన శాస్త్ర శాఖగా పేర్కొన్నారు.

**బైట్ ఉప రాష్ట్రపతి**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ... వసుధైక కుటుంబ భావనతో భారతదేశం ప్రపంచ ఆరోగ్యానికి కృషి చేస్తుందని అన్నారు. మానసిక ఏకాగ్రతకు ధ్యానం ఉపకరిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దాజీ తన ప్రారంభ ఉపన్యాసంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

**NSD**

**జ్ఞానేష్‌కుమార్**

హైదరాబాద్ పర్యటనలో ఉన్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ ఈరోజు సాయంత్రం రవీంద్రభారతిలో రాష్ట్రంలోని బూత్ స్థాయి అధికారులతో సమావేశం కానున్నారు. దేశ వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో సీఈసీ ఈ సమావేశం నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

డెస్క్

**పోస్టర్ ఆవిష్కరణ**

తెలంగాణ కుంభమేళాగా పిలుచుకునే మేడారం మహా జాతర-2026కు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు మేడారం జాతర అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. వచ్చే నెల 28 నుంచి 31 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఈ వన దేవతల జాతర జరగనుంది.

HYD –PTC

**పడిపూజ**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హైదరాబాద్ లో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఉదయం ప్రారంభమైన పడిపూజ నారాయణగూడ లోని కేశవ మెమోరియల్ కాలేజీ గ్రౌండ్ లో కొనసాగుతోంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కేంద్ర మంత్రి కుటుంబ సభ్యులతో పాటు , పలువురు పాల్గొన్నారు.

జీఎస్

**క్రిస్మస్**

సమాజంలో ద్వేషపూరిత ప్రసంగాలను, మతం పేరుతో అల్లకల్లోలాలను రేకెత్తించేలా రెచ్చగొట్టే చర్యలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకురాబోతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపాదిత చట్టాన్ని ప్రవేశపెట్టనున్నారు. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడిన ముఖ్యమంత్రి, మతపరమైన ద్వేషాన్ని అరికట్టడంపై ఈ చట్టం దృష్టి సారిస్తుందని అన్నారు.

ఎన్ఎస్డీ

**ఖరీప్ సీజన్**

గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ కు సంబంధించి, రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ ను ప్రభుత్వానికి ఇవ్వని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్రప్రకాష్ పేర్కొన్నారు. వివిధ మిల్లులను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ...

**బైట్ చంద్రప్రకాశ్ ...........**

పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**లెటర్**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలో 2023, సెప్టెంబర్ 17న, హైదరాబాద్ శివారులోని తుక్కుగూడ బహిరంగ సభలో సోనియాగాంధీ ఆవిష్కరించిన అభయహస్తం మ్యానిఫెస్టోను గుర్తు చేసిన కేంద్రమంత్రి ఆ హామీల అమలును ప్రశ్నించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ను ఢిల్లీలో తనకు అందజేసిన సమయంలో కూడా ఆ హామీల గురించి రేవంత్ రెడ్డిని వాకబు చేశారా అని కిషన్ రెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు.

జీఎస్

**బ్యాండ్**

సికింద్రాబాద్‌లోని మౌలా అలీలో జరిగిన 26వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలో పురుషుల బ్రాస్ బ్యాండ్ విభాగంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ మొదటి స్థానంలో నిలవగా, అస్సాం రైఫిల్స్, BSF రెండవ స్థానంలో నిలిచాయి. మహిళల బ్రాస్ బ్యాండ్ విభాగంలో, CISF విజేతలుగా నిలిచాయి, శశాస్త్ర సీమా బల్ రన్నరప్‌గా నిలిచింది. పురుషుల విభాగంలో మహారాష్ట్ర, మహిళల విభాగంలో CISF ఓవరాల్ ఛాంపియన్‌షిప్ షీల్డ్‌ను కైవసం చేసుకున్నాయి. కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి నిన్న సాయంత్రం ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన బ్యాండ్‌లకు అవార్డులు, ట్రోఫీలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని గుర్తుచేసుకునేందుకు ఒక మ్యాగజైన్‌ను విడుదల చేశారు.

ఎన్ఎస్డీ

**పొన్నం**

వచ్చేనెలలో నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఏడాది జరిగిన

ప్రమాదాల్లో సుమారు ఎనిమిది వేల మంది మరణించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద క్షతగాత్రులను కాపాడే వారికి 25 వేల రూపాయల పురస్కారం అందించే 'రహవీర్' పథకాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

పీటీసీ, హైదరాబాద్

**లోక్ అదాలత్**

నల్లగొండ జిల్లాలో జరుగుతున్న లోక్ అదాలత్ లో న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, నాగరాజు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ పురుషోత్తం రావు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా న్యాయ సేవా సదన్ లో జరుగుతున్న లోక్ అదాలత్ ను వి. అపర్ణ ప్రారంభించారు.

జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించడం జరుగుతుందని ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్, కె. యువరాజ అన్నారు.

.......పీటీసీ నల్లగొండ, ఖమ్మం, ఆసిఫాబాద్ పిటిసి జిల్లాలు

**చీరల దినోత్సవం**

ఈరోజు ప్రపంచ చీరల దినోత్సవం జరుపుకుంటున్నారు. చీరల విశిష్టతను, నేత కళాకారుల నైపుణ్యాన్ని గౌరవించడానికి 2020లో ఈ దినోత్సవం ప్రారంభమైంది. భారతీయ సంస్కృతిలో అంతర్భాగమైన చీర కట్టును ప్రోత్సహించడం, చేనేత రంగానికి మద్దతు తెలపడం, యువతకు మన వారసత్వాన్ని పరిచయం చేయడం దీని ప్రధాన లక్ష్యం. చీర కట్టడంలో ఉన్న వివిధ శైలులు, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రత్యేక చీరల గురించి చర్చలు సాగుతాయి. చీర దాదాపు 5 వేల ఏళ్ల చరిత్ర కలిగిన వస్త్రం. ఇది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, ఇప్పటికీ వాడుకలో ఉన్న సంప్రదాయ దుస్తులలో ఒకటి.

జీఎస్

**బీఆర్ఎస్**

భారత రాష్ట్రసమితి శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఈరోజు మధ్యాహ్నం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో జరుగుతుంది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు.

డెస్క్

**క్యూఆర్ కోడ్**

పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం ఈసారి హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు యోచిస్తున్నారు. పరీక్షా కేంద్రాల చిరునామాను సులభంగా గుర్తించేందుకు.. ఇంటి నుంచి ఎంత దూరం, ఎంత సమయం పడుతుందో అంచనాకు వచ్చేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడుతుంది. ఇప్పటికే ఇంటర్‌మీడియట్ తోపాటు ఎప్‌సెట్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు.

జీఎస్

**నారి న్యాయ్**

రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ఎల్లుండి హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు నారి న్యాయ్ ఫిర్యాదుల స్వీకరణ నిర్వహిస్తున్నట్లు కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

జీఎస్

**పట్టు**

రైతులు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తేనే భూసారం పెరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. ఆయన ఆకాశవాణి తో మాట్లాడుతూ...

**బైట్ : జినుగు మరియన్న, మహబూబాబాద్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి.**

మహబూబాబాద్

**చలి**

రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కొద్దిరోజులుగా ఈ ఏడాది అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని జిల్లాల్లో పదేళ్లలో లేనంత తీవ్రంగా చలి ఉంటోంది. దీంతో, ప్రజలు ఉదయం 9 గంటల తర్వాతే ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈరోజు, రేపు కూడా రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోయే సూచనలు ఉన్నట్లు పేర్కొంది. అన్ని జిల్లాలకు 'ఆరెంజ్' రంగు హెచ్చరికలు జారీ చేసింది.

పీఎన్, ఆసిఫాబాద్

**అదాలత్**

కక్షిదారులు తమ సమస్యలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ శివకుమార్ తెలిపారు. ఈరోజు జిల్లా న్యాయ సేవా సదన్ లో జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ లో ఆయన మాట్లాడుతూ..

**1) బైట్ - శివ కుమార్, ప్రిన్సిపాల్, డిస్ట్రిక్ట్ సెషస్ జడ్జి, కరీంనగర్ జిల్లా న్యాయస్థానం,**

కరీంనగర్